

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

10 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# బీజేపీని ఖతం చేస్తా

- రాహుల్ సమక్షంలో రేవంత్ పవర్‌ఫుల్ స్పీచ్
- అహ్మదాబాద్ ఏఐసీసీ సమావేశాల్లో రేవంత్
- దేశ ప్రజలను మోసగిస్తున్న మోదీ సర్కార్
- మణిపూర్ అశాంతి..ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోదీ ఎందుకు స్పందించడం లేదు
- రాహుల్ మాట ఇస్తే అమలు చేసి తీరుతాం



**హైదరాబాద్ ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి) :** గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటంలో గెలుపు గాంధేయవాదులదేనని తెలంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్ వేదికగా జరగుతున్న ఏఐసీసీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే తమ లక్ష్యమన్నారు. మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బీజేపీ మోసం చేస్తోందని విమర్శించారు. మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోద ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మాట ఇస్తే అమలు చేసి తీరుతామన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

దేశంలో ఉద్యోగాలు లేక యువత ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఏడాదకి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని అడిగారు. గాడ్సే వారుసులతో లడాయికి గాంధేయవాదులు సిద్ధంగా ఉన్నారన్నారు. కేవలం మోదీ, అమిత్ షాకు తప్ప సామాన్యులకు ఉద్యోగాలు రాలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మహిళలు, యువత, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆంగ్లయుల కంటే గాంధీజీని చంపిన గాడ్సే వారసులైన బీజేపీ నాయకులతో ఈ దేశానికి ఎంతో ప్రమాదకరమని విమర్శించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నేతలు ఇక ఎక్కువకాలం ప్రజలను మోసం చేయలేరన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాలో రైతు రుణమాఫీ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని, లక్షలాది మది రైతులు, వారి కుటుంబాల్లో సంతోషం నింపామని చెప్పారు. తెలంగాణలో కులగణన చేశామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పెంపును అనుమతించాని జంతర్ మంతర్‌లో ధర్నా చేశామన్నారు.

**బీజేపీకి సవాల్**

తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోనని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టిన గడ్డపై సీడబ్ల్యూసీ సమావేశాలు జరిగాయని, ఇక్కడి సమావేశాల స్ఫూర్తితో తిరిగి తెలంగాణకు వెళ్లి బీజేపీని ఖతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. అక్కడి ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతామన్నారు.

బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పోయిందని, రానున్న రోజుల్లో మోదీ ప్రజలను మాయ చేయలేరన్నారు. ప్రజల సమస్యలపై రాహుల్‌గాంధీకి పూర్తి అవగాహన ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.

## 14న 423 మందికి నియామక పత్రాలు

**సీఎం చేతుల మీదుగా అందజేత**
**నీటిపారుదల శాఖ ఏర్పాట్లు పూర్తి**



**హైదరాబాద్-నవభూమి బ్యూరో:** నీటిపారు దల శాఖలో ఇటీవలే ఎంపికైన 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు (జేటీవో), 224 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు(ఏఈ)లకు 14న సీఎం రేవంత్ నియామక పత్రాలు అందించనున్నారు. రాజేంద్రనగర్‌లోని వాలంతరీలో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు ఇవ్వనున్నారు. దీనికోసం ఇప్పటికే నీటిపారుదల శాఖ పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. తుది దశ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తి చేశారు. మరోవైపు ఈ కార్యక్ర మానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షిం చడానికి వీలుగా గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి వాలంతరీని సందర్శించను న్నారు. నియామక పత్రాలు అందించే కార్యక్రమం పూర్తయ్యాక వివిధ ప్రాజెక్టుల పనులపై సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌తో కలిసి, సమీక్ష చేయనున్నారు.

## నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులు టాప్

- ప్రజల భద్రత, రక్షణలో దేశంలోనే మొదటి స్థానం: డీజీపీ
- పోలీసుశాఖ 18 పతకాలను సాధించి గొప్ప పేరు సాధించింది
- రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు తగ్గుముఖం పట్టాయి
- రెడ్ హిల్స్‌లో జరిగిన సదస్సులో డీజీపీ

**హైదరాబాద్-నవభూమి బ్యూరో:** రాష్ట్ర ప్రజల భద్రత, రక్షణ, నేరాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచిందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసుశాఖ 18 పతకాలను సాధించి గొప్ప పేరు సాధించిందన్నారు. రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు.బుధవారం రెడ్ హిల్స్‌లో 'ఇన్నోవేషన్ ఫర్ బెటర్ విజిలెన్స్ ఆండ్ పబ్లిక్ సేఫ్టీ ఇన్ ద స్టేట్' అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హింసాత్మక సంఘటనలు తలెత్తితే 100, 112, 911 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని.. ఆన్‌లైన్ మోసాలు, ఖాతాల నుంచి సొమ్ము పొగొట్టుకుంటే 1930కి ఫిర్యాదు చేయాలని అన్నారు.

# రేవంత్ ప్రభుత్వం కొత్త దందా ఇదే..

- హరీశ్‌రావు సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ ఏప్రిల్ 9:(నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వైపు చూస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ప్రజలు ప్రస్తుతం కేసీఆర్‌ను కోరుకుంటున్నారని చెప్పారు. వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇవాళ (బుధవారం) సంగారెడ్డి జిల్లాలోని సిద్ధి వినాయక దేవాలయంలో హరీష్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

జీవో 58, 59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టిందని హరీశ్‌రావు విమర్శించారు. రైతు రుణమాఫీ, రూ. 4వేల ఫించన్‌తో సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయని అన్నారు. 13 లక్షల పేదల పిల్లలకు కల్యాణలక్ష్మి ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు. రేవంత్ రెడ్డి మాయమాటలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ రెడ్డి పడగొట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్, ఇతర ఆదాయాలు తగ్గిపోయాయని చెప్పారు. కేసీఆర్ మొక్కలు నాటితే.. రేవంత్ రెడ్డి మాత్రం చెట్లు నరుకుతున్నారని ఆరోపించారు. చివరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్‌దేనని హరీశ్‌రావు విమర్శించారు.

**కాంగ్రెస్ పాలన ఆగమాగం...**

'ఢిల్లీలో ధర్నా, సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాంధీ రాలేదు. రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది.. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు. దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుడినే రేవంత్ మోసం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. తెలంగాణలో అన్ని వర్గాలు దివాళా తీశాయి. మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు. కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి. ఏడాది తిరగకుండానే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్‌గా మారింది.. ధాన్యాగారంగా మారింది' అని హరీశ్‌రావు తెలిపారు.

వారికి రేవంత్ క్షమాపణ చెప్పాలి. 'ఢిల్లీలో కూడా రేవంత్‌రెడ్డి పని అయిపోయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పినట్లే కదా. అక్రమ కేసులు పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. హెచ్‌సీయూ అడవులు నరికి మూగజీవాల ఉసురు పోసుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది రూ. 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది రూ.31 వేల కోట్లు, ఇచ్చింది రూ. 15, 16 వేల కోట్లు కూడా లేదు.

మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో వంద ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లు నరికేశారు. నిన్న హెచ్‌సీయూ 400 ఎకరాల అడవులనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నారు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా టీపీసీసీ అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫొటోలు దిగారు' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

## మెదక్ జిల్లా కేంద్రంలో బాలాజీ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి నవభూమి–** నిరుపేద రోగులకు నాణ్యమైన వైద్యం అందించి మంచి పేరు సంపాదిం చుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ లో శ్రీ బాలాజీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం డా.బి.కిరణ్ గౌడ్ (రేడియాలజిస్ట్), డా.బి.సంధ్యారాణి ( గైనకాలజిస్ట్) లు ఎమ్మెల్యే ను ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం తో పాటు వారి అప్యాయంగా పలకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ గౌడ్, ఆసుపత్రి యాజమాన్యం తో పాటు పార్టీ శ్రేణులు బొజ్జ పవన్, మధుసూదన్ రావు,ప్రభాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు

# గ్రామ ఊర చెరువులో మొసలి ఉన్నది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి



**వీపనగండ్ల, ఏప్రిల్ 10 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలోని అమ్మాయి పల్లి గ్రామానికి వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న గ్రామ ఊర చెరువులో మొసలి ఉన్నదని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి తెలిపారు. చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లే మహిళలు, పశువులను నీళ్లు తాగించడానికి వెళ్లే పశువుల కాపర్లు, చెరువుకు దగ్గరలో పొలాలు ఉండే రైతులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లె మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# మండల కేంద్రంలో గ్రంథాలయానికి ఫ్యాన్లను అందజేసిన, వంగూరు విశ్వేశ్వర్, నరేందర్ రెడ్డి

**వీపనగండ్ల ఏప్రిల్ 10 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలో గ్రంథాలయంలో పత్రికలు చదివే పాఠకులు ఉక్కపోత భరించలేక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫ్యాన్లను వితరణగా అందజేశారు. గ్రామానికి చెందిన దేవాదాయ శాఖ ఉద్యోగి వంగూరు విశ్వేశ్వర్ రెడ్డి (గాల్ రెడ్డి) ఎల్ఐసి ఏజెంట్ నరేందర్ రెడ్డి రెండు ఫ్యాన్లను గ్రంథాలయ ఉద్యోగి కురుమయ్య కు వితరణగా అందించారు. గతంలో ఉన్న ఫ్యాన్లు చెడిపోవడంతో పాఠకులు ఉక్కపోత భరించలేక గ్రంథాలయంలో పత్రికలు, పుస్తకాలు చదవటానికి ఇబ్బందులు పడేవారని, దాతలు కొత్తగా ఫ్యాన్లు అందజేయడంతో సమస్య తీరిందని కురుమయ్య అన్నారు. పాఠకులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఫ్యాన్లు అందజేసిన విశ్వేశ్వర్ రెడ్డి,నరేందర్ రెడ్డిల కు పాఠకులు కృతజ్ఞతలు తెలిపారు



# కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి

**వీపనగండ్ల ఏప్రిల్ 10నవభూమి–** దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుంది..

సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి

వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై రు ,50 పెంచడానికి ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ



వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నిరంజన్, జక్కుల ఆశన్న, నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, నక్క ఆంజనేయులు, నవీన్, భాస్కర్ , కేశవులు, నరసింహా, శివుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



**చేగుంట ఏప్రిల్ 10 నవభూమి–** చేగుంట మండలం లో దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వడియారం అనంతసాగర్ ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఐకిబి సెంటర్లను, ఇబ్రహీంపూర్ సహకార సంఘం సెంటర్ ను ప్రారంభించడం జరిగింది . మరియు రుక్మాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది శంకరంపేట్ కెనాల్ రుక్మాపూర్ నుండి మాచిన్ పల్లి గ్రామం వరకు ఉన్నటువంటి కెనాల్ ను దగ్గర ఉండి పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి తక్షణ కాలంలోనే పనులు చేసి వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త



ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి సీనియర్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి ఇబ్రహీంపూర్ సహకార సంఘం వైస్ చైర్మన్ తానిషా కార్యవర్గ సభ్యులు, ఏపిఎం లక్ష్మి నరసమ్మ ఎంపీడీవో చిన్నారెడ్డి ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి తాజా మాజీ జెడ్పిటసి ముదాం శ్రీనివాస్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఐకెపి సిబ్బంది సి ఏ లు సీసీలు వివిధ గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఆరబోసిన రైతులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట ఏప్రిల్ 10 నవభూమి–** చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో NREGS నిధుల ద్వారా మంజూరు అయిన 15 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ అధిక నిధులు తీసుకువచ్చి పల్లెలను పచ్చగదిద్దడంలో దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ రెడ్డిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మేకల పరమేష్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్ మహేశ్ మొజమిల్ ,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉద్దీన్ ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్ రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్ మాజీ దుబ్బాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూకంటి రాజా గౌడ్ కన్యారాం సతీష్ సంద్రుగు శ్రీకాంత్ అయిత పరంజ్యోతి రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ చేన్నసేన, నాగరాజు,బలరాం,శ్రీనివాస్, నదిమ్ కార్యకర్తలు సీనియర్



నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంగినేనిపల్లి గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





**వీపనగండ్ల ఏప్రిల్ 10 నవభూమి-** వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే తమ దేమంటూ ముందుకు నడుస్తున్న ప్రభుత్వం గ్రామంలో పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు అలాగే సీఎం సహాయ నిధి చెక్కులను గ్రామానికి చెందిన పుట్ట నరసింహ 22000/-, తెలుగు శంకరయ్య 12000/-, అలవాల రామలక్ష్మమ్మ 11000/-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి,చెన్నారెడ్డి, ధనంజయుడు,మీసాల మోహన్, రామచంద్రయ్య గౌడ్, వడ్డ నాగరాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పి మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబాలకు అందజేసిన నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

**వీపనగండ్ల ఏప్రిల్ 10నవభూమి-** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందింన సిరిగిరి స్వాతి రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ 60,000 రూపాయల చెక్కును మంజూరు చేయించారు. స్వాతి తండ్రి శేఖర్ రెడ్డి సీఎం సహాయనిది చెక్కును యూత్ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతి ఒక్కరిగా ఆర్థిక సహాయం అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆకలి తీర్చే విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ షాప్ ద్వారా ప్రజలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చింత దయాకర్, మండ్ల రాముడు, తంగేడి మల్లేష్, ఈలకత్తి ఆంజనేయులు,పాలెం రవీందర్, తదితరులు పాల్గొన్నారు



# మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు












**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 09, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ శివ ప్రసాద్ హాజరయ్యారు. అన్నదానం పరం దానం జల దానం తత్ పరయిఅన్నం ఇవ్వడం కంటే నీరు అందించడం గొప్పదని, చలివేంద్రం ఏర్పాటు నిస్వార్థ సేవగా, మనిషిగా మన బాధ్యతను గుర్తు చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. చలివేంద్రం ముందు కులం, ధనిక-పేద తేడా లేకుండా అందరికీ సమాన సేవలు అందుతాయని, చేతిలో కోట్లు పట్టుకున్నవారైనా, చిల్లర కోసం వెతికేవారైనాఅందరికీ ఒకే గౌరవం. ఇక్కడే మానవత్వం అసలైన రూపం కనిపిస్తుందని స్ఫూర్తి కుటుంబం సభ్యులు తెలిపారు. ఆధ్యాత్మిక విశ్వగురువు, సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురువిశ్వస్ఫూర్తి ఆశీస్సులతో జరిగే ఈ సామాజిక కార్యక్రమంలో భాగంగా, స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో చలివేంద్రాలు నిర్వహిస్తున్నారు. మత, ప్రాంత భేదాలు లేకుండా, వేసవి తాపంతో దాహార్తులైన వారికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ వ్యాప్తంగా ఈ చలివేంద్రాలు చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ఈ చలివేంద్రాలలో శుభ్రత, పవిత్రతకు ప్రాధాన్యత ఇస్తారు. బయటి వారితో కాకుండా, ఆశ్రమ వాలంటీర్లు షిఫ్టులలో పనిచేస్తూ నీటిని అందిస్తారు. దీనివల్ల దాహం తీరడమే కాకుండా ఆత్మీయ అనుభవం కూడా కలుగుతుంది. నీరు తాగినవారు దాని మధురత్వాన్ని ప్రశంసిస్తూ, గురువుగారి ఆధ్యాత్మిక శక్తి వల్లే ఇది సాధ్యమని చెబుతున్నారు. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి నినాదం మానవతో రక్షతి రక్షితాః స్ఫూర్తితో, భక్తులు మానవత్వాన్ని ఆచరణలో చూపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జి శ్రీ కొంపెల్లి వెంకటేష్, స్ఫూర్తి కుటుంబ సభ్యులు జీ. శ్యామ్ సుందర్, భవిరి శెట్టి శ్రీనివాసరావు, భవిరి శెట్టి రాజేశ్వరరావు, బీ. వెంకన్న, ఎం. రాంబాబు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన, అయితే పరంజ్యోతి



**చేగుంట ఏప్రిల్ 10 నవభూమి-** చేగుంట మండల కేంద్రానికి చెందిన గడ్డమీది స్వరూప అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న అయిత పరం జ్యోతి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి స్వరూప మరణించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనవంతుగా సాయంగా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు తెలియర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్, గడ్డమీది సత్యనారా యణ, నరేందర్, చిట్టమైన సత్యనారాయణ, స్వామి, బాసం రాయిశెట్టి, తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీ



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక అమరవాది గ్రామములో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహాత్మా గాంధీ 1924 లో ఏఐసిసి కాంగ్రెస్ కు అధ్యక్షత వహించిన బెల్గాం సమావేశనికి నేటికీ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటు ఈ ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క విలువల ఔనత్యాన్ని, ఆవశ్యకతను తెలుసుకోవాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను, ఎన్నికల హామీలను నెరవేర్చటం రాజ్యాంగం లో భాగమేనని వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు


# రెవెన్యూ చట్టం... పెద్దలకు చుట్టం!

- శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్ బరితెగింపు
- లీజ్ పేరుతో అసైన్డ్ భూముల కొనుగోలు
- అసైన్డ్ భూములోంచి విల్లాస్ కు 40 ఫీట్ల రోడ్డు
- పేదలకు పంచిన భూమిలో ప్రైవేట్ పాగా
- పీవోటి 9/77 అసైన్డ్ భూ చట్టానికి తూట్లు
- అన్యక్రాంతం అవుతున్న అసైన్డ్ భూములు
- అసైన్డ్ ఆక్రమనకు రెవెన్యూ అధికారుల అండ
- ఆర్డివో ఆదేశాలు పట్టించుకోని శంకర్పల్లి రెవెన్యూ
- శంకర్పల్లి రెవెన్యూ శాఖపై గుప్పుమంటున్న అవినీతి ఆరోపణలు




నవభూమి

శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్ బరితెగింపు


(REVENUE DEPARTMENT)

From:
K. Chandrakala,
Revenue divisional Officer,
Chevella Division, Ranga Reddy District.

To:
The Tahsildar,
Shankarpally Mandal,
Chevella Division,
Ranga Reddy District.

Sir,

Lr. No. A/1001/2025, Dated: 28.03.2025.

Sub: Adverse News- Ranga Reddy District- Shankarpily Mandal- Shankarpally village- Adverse News titled "శంకర్పల్లి సబ్ అర్బన్ విల్లాస్ బరితెగింపు" published in Navabhoomi Newspaper on dt. 24.03.2025 regarding encroachment of Govt. Land in Sy.No's. 285,286,289 and 316 situated at Shankarpally Village- Detailed report called for- Reg.

Ref: Adverse News titled "శంకర్పల్లి సబ్ అర్బన్ విల్లాస్ బరితెగింపు" published in Navabhoomi Newspaper on dt. 24.03.2025

****

I invite kind attention to the subject and reference cited. An Adverse news item is published in Navabhoomi Newspaper with title of "శంకర్పల్లి సబ్ అర్బన్ విల్లాస్ బరితెగింపు" alleging illegal encroachment of government land in Sy.No. 285,286,289 and 316 situated at Shankarpally village, Shankarpally Mandal, Ranga Reddy District.

In this regard, you are requested to enquire into take necessary action and submit a detailed report within two (2) days without fail.

Yours faithfully,

Encl:a.a

Revenue Divisional Officer,
Chevella Division.




**చేవెళ్ల, ఏప్రిల్ 09 నవభూమి :** కూడు, గూడు కోసం జీవనం సాగించే వాళ్లు సమాజంలో అనేక మంది ఉన్నారు. వీళ్లను ఆదుకునేందుకు అధికారులకు చేతులు పనిచేయవ్.. కానీ వీళ్ల పై ప్రతాపం చూపించేందుకు చట్టం, నిబంధనలు అన్నీ గుర్తుకు వస్తాయి. రంగారెడ్డి జిల్లాలో రాజకీయ నాయకుల అండదండలతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. భూ స్వరూపంతో పనిలేకుండా రెవెన్యూ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులు వ్యవహారం నడిపిస్తారు. ప్రభుత్వం ఆధీనంలోనున్న సీలింగ్, అసైన్డ్, భూధాన్, దేవాదాయ, వక్ఫ్?బోర్డు భూములు క్రయవిక్రయాలు జరపడం రెవెన్యూ చట్టానికి వ్యతిరేకం. ఒక వేళ తెలిసో తెలియక కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్లు చేయడం నిషేధమని చట్టాలు చెబుతాయి. కానీ ఈ చట్టాలు కొందరికి చుట్టాలుగా మారిపోయాయి. కేవలం సామాన్య ప్రజలపైనే చట్టాలంటూ సంబంధిత అధికారులు వేధిస్తారు. కానీ ఆర్థిక, రాజకీయ పలుకుబడి కలిగిన నేతలు రెవెన్యూ చట్టాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలు చేసినా అధికారులు పట్టించుకోరు. ఈ తతంగం గత పదేండ్లుగా నడుస్తున్నప్పటికీ కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారుల్లో మార్పు వస్తుందని అనుకుంటే భ్రమగానే మిగిలిపోతున్నది. అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలతో సంబంధం లేదు. అధికారులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా కేవలం ప్రజాప్రతినిధుల మాటలకు, కబ్జాదారులు ఇచ్చే ప్రలోభాలకు లొంగి పనిచేస్తున్నట్లు ప్రచారం సాగుతున్నది.

**వీరికి చట్టం వర్తించదా..?**

భూమి లేని నిరుపేదలైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు గతంలో ప్రభుత్వం అసైన్డ్? చేసింది. ఆ భూములను కేవలం సాగు చేసుకొని జీవనం సాగించాలని రెవెన్యూ చట్టం చెబుతున్నది. కానీ ఎట్టి పరిస్థితిల్లో ఆ భూమిని విక్రయించే అధికారాలు అసైన్డ్?దారులకు లేదనే విషయం సుస్పష్టం. కొంత మంది పేదలు ఆ భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులకు గురై భూములను విక్రయించుకుంటారు. అసైన్డ్? భూములను కొనుగోలు చేసిన రాజకీయ, ఆర్థిక పలుకుబడి కలిగిన నేతలకు చట్టానికి విరుద్ధమైన పనులు సక్రమం చేయడానికి రెవెన్యూ అధికారులు శాయశక్తులా కృషి చేస్తున్నారు. అదే పేదలు అసైన్డ్? భూములు కొనుగోలు చేసుకుని గూడు కోసం నిర్మాణాలు చేస్తే చట్ట ప్రకారం నేరమంటూ కూల్చివేయడం జరుగుతుంది. పెద్దలకు, పేదలకు వేరువేరుగా రెవెన్యూ చట్టాలు పనిచేస్తున్నాయా అంటే అవుననే సమాధానం శంకర్పల్లి రెవెన్యూ అధికారులు ఆచరణలో స్పష్టంగా కనిపిస్తున్నది

**శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్ బరితేగింపు...**

తాజాగా రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలకేంద్రంలోని రెవెన్యూపరిధిలో సుమారు 60ఏళ్ల క్రితం భూములులేని నిరుపేదలకు సర్వే నెం.285, 286, 289,316 లలో సుమారు 16 ఎకరాల 32గుంటల భూమిని 41 మందికి ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలిచ్చింది. వీరిలో 90శాతం మంది ఎస్సీ లబ్ధిదారులు కాగా, పదిశాతం ఇతర వర్గాలున్నారు. వీరిలో ఎవ్వరు ఈ భూములను సాగు చేసుకుంటున్న దాఖలాలు లేవు. మార్కెట్లో భూముల ధరలు అమాంతంగా పెరగడంతో శంకర్పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 316 లో 6 ఎకరాల 15 గుంటలుభూమి విక్రయించినట్టు తెలుస్తుంది.

ఇందులో భాగంగానే 316 లో చిన్న శంకర్పల్లి విలేజ్ రోడ్డు కు ఆనుకుని ఉన్న సుమారు 3 ఎకరాల అసైన్ భూమిని గ్రామానికి చెందిన కొందరు బ్రోకర్లు శంకర్పల్లి" సబ్ అర్బన్ విల్లాస్" (వెంచర్ ) యాజ్యమాన్యంతో కుమ్మక్కయ్యి లబ్ధిదారులతో మాట్లాడి అసైన్ భూములను విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అసైన్ దారులకు ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున ఇప్పించినట్లు తెలిసింది. ఆ నోటా ఈ నోటా వ్యవహారం కాస్తా బయటికి పొక్కడంతో, అసైన్ దారులు ఈ భూములు అమ్మలేదని, కేవలం లీజ్ కు ఇచ్చామని చెపుతున్నారు. కాని ప్రైవేట్ విల్లాస్ వెంచర్ నిర్వాహకులు (శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్) ఈ భూముల్లో నుండి 40 ఫీట్ల రోడ్డు వేసి ఆక్రమించారు. విల్లాస్ నిర్వాహకులు త్వరలో ఈ రోడ్డు సీసీ రోడ్డు వేసే ప్రయత్నంలో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శంకర్పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 298, 316లో 16 ఎకరాలు అసైన్డ్ భూమి ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లిందని ఆరోపణలు ఉన్నాయి.

**ప్రభుత్వ భూమి కబ్జా...**

ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఇంత అక్రమాలు జరుగుతుంటే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన మండల రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై నేరుగా రెవెన్యూ శాఖ అధికారి ఫిర్యాదు చేసి 15రోజులు గడిచిన, చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. శంకర్పల్లి మండల కేంద్రంలోని బిల్ల అకౌంట్ ( ప్రైవేట్ )వెంచర్ నిర్వాహకులు సుమారు 2 ఎకరాల ప్రభుత్వ (పోరంబోకు) భూమిని కబ్జా చేసి వెంచర్ పరిధిలో కలిపేసుకుని చుట్టూ కాంపౌండ్ నిర్మించారు. ఇదే విషయమై శంకర్పల్లి రెవెన్యూ శాఖ అధికారి డిప్యూటీ ఎమ్మార్వో కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోలేరు.

**ఆర్డివో ఆదేశాలు బేఖాతరు...**

గతనేల 24 న నవభూమి దినపత్రికలో 'శంకర్పల్లి సబర్బన్ విల్లాస్ బరితెగింపు' వార్త కథనం వెలువడింది. ఈ విషయం పై శంకర్పల్లి ఎమ్మార్వోను వివరణ కోరగా.. ఈ విషయం ఇప్పుడే తెలిసింది రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటాం అని 4 రోజులు గడిచిన శంకర్పల్లి రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మళ్ళీ 28 న చేవెళ్ల రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డివో )కు ఫిర్యాదు చేశారు. ఈ భూములపై విచారణ చేయమని శంకర్పల్లి ఎమ్మార్వోకు ఈ నెల 3 న ఆదేశాలు జారిచేశారు. అయినా శంకర్పల్లి ఎమ్మార్వో ఇంతవరకు విచారణ చేయనితీరు అవినీతి ఆరోపణలకు అద్దంపడుతుందని స్థానిక ప్రజల

విమర్శలు చర్చనీయఅంశంగా మారింది. ప్రభుత్వ అసైన్ భూముల ఆక్రమార్కులకు శంకర్పల్లి రెవెన్యూ శాఖ అధికారులు పూర్తి సహకారం ఉందనే ఆరోపణలు ప్రచారం సాగుతుండటం గమనార్హం.

**అసైన్డ్ భూములు అన్యాక్రాంతం..**

శంకర్పల్లి పట్టణకేంద్రంలో అసైన్డ్ భూములు పూర్తిగా ప్రైవేట్ పరం అయ్యాయి. ప్రభుత్వ భూములు సైతం కబ్జాకు గురవుతున్నాయి. సాక్షాత్తు ఆధారాలతో ఫిర్యాదు చేసిన శంకర్పల్లి రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు. గతంలో ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూముల్లో ఇప్పుడు రియల్టర్లు తిష్ట వేస్తున్నారు. నిబంధనల మేరకైతే ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఎవరికీ అమ్మకూడదు. అసైనీ తదనంతం వారి వారసులకే దానిపై హక్కులుంటాయి. వారూ లేకుంటే ప్రభుత్వమే భూమిని స్వాధీనం చేసుకుంటుంది. అసైన్డ్ భూమిలో అసైనీ రైతు వ్యవసాయ అవసరాల కోసం తాత్కాలికంగా గుడిసెలు వంటివి వేసుకోవచ్చు తప్ప.. అసైనీలైనా, వేరే ఎవరైనా శాశ్వత నిర్మాణాలు చేయొద్దు. ఈ భూమిలో క్రయవిక్రయాలు, లీజులు చెల్లవు. పీవోటి 9/77 చట్టం ప్రకారం అసైన్డ్ భూములను ఇతరులకు అమ్మడం, తాకట్టు పెట్టడం, కౌలుకు ఇవ్వడం , దానం చెయ్యటం మరి ఏ విధమైన అన్యాక్రాంతం చేయకూడదని పి ఓ టి చట్టం 9/77 పేర్కొంది. ఈ భూములను అమ్మిన, కొనుగోలు చేసిన కబ్జా చేసిన ప్రభుత్వం పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తుందని తెలిసు, అయినా కొందరు రియల్ ఎస్టేట్ బడా కంపెనీల యాజమాన్యాలు నిబంధనలకు తూట్లు పొడిచి, అసైన్డ్, పోరంబోకు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. దీనికి కారణం ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ అధికారుల నిస్సహాయత, కొందరు అవినీతి రెవెన్యూ అధికారుల సపోర్టుతో అక్రమార్కులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. క్రయవిక్రయాలకు అవకాశం లేని అసైన్డ్ భూములను కొనేందుకు కొందరు రిలయల్టర్లు, వెంచర్ నిర్వాహకులు ప్రయత్నించారు. అసైన్డ్ భూములను రియల్టర్లకు విక్రయించడం కోసం కొందరు స్థానికులు ముందుండి వ్యవహారం నడిపించిట్లు ప్రచారం సాగుతుంది. అసైన్డ్ భూములను కొన్నా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం కష్టమని తెలిసినా నోటరీతో విక్రయాలు జరిపారు. అసైన్డ్

భూములు క్రయవిక్రయాలు జరిపితే తగు చర్యలు తీసుకుంటామని ఓ వైపు అధికారులు చెబుతున్నా మాటలు కోటలకే పరిమితమవుతున్నాయి. అసైన్ దారులే ఆక్రమణలకు సూత్రదారులయ్యారు. అమ్మకూడదని తెలిసి లీజ్ నోటరీ పేరుతో అడ్డదారిలో విక్రయిస్తున్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా భూముల ధర ఎకరా కోట్ల రూపాయలలో పలుకుతుంది. గతంతో పోలిస్తే పెట్టుబడిదారులు ఇతర రంగాలను కాదని చాలావరకు భూముల కొనుగోళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. కొందరు రియల్టర్లు, పెట్టుబడిదారులు తక్కువధరలకు భూములు కొని ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేయాలనే కాంక్షతో అసైన్డ్ భూములపై కన్నేశారు. ఇవి కొనడానికి, అమ్మడానికి వీల్లేదని చట్టం చెప్తున్నా అడ్డదారులను వెతుకుతూ చౌకగా భూములు కాజేశారు.